మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 9.3.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+4+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 273 ‖ వెల (Price) రూ.8.00 | దశమి

ఆదివారం, సూర్యోదయం: 6-29, సూర్యాస్తమయం: 6-25. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: దశమి ఉదయం 7-46 వరకు, తదుపరి ఏకాదశి. నక్షత్రం: పునర్వసు రాత్రి 11-54 వరకు. వర్జ్యం: పగలు 11-41 నుంచి పగలు 1-19 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-54 నుంచి సాయంత్రం 6-23 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-48 నుంచి సాయంత్రం 5-36 వరకు. అమృతకాలం: రాత్రి 9-28 నుంచి రాత్రి 11-06 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## మళ్లీ భగ్గుమన్న మణిపూర్

స్వేచ్ఛా సంచారానికి అనుమతించిన తొలి రోజే హింస

ఒక నిరసనకారుడి మృతి.. 40 మందికి గాయాలు › 8

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

*తెలంగాణలో ఎలాగైనా అధికారంలోకి రావాలన్న ఎజెండాతో ఎన్నికల ముందు కాంగ్రెస్ అలవిగాని హామీలిచ్చింది. ఆరు గ్యారెంటీలతో పాటు రైతు, యువ, బీసీ డిక్లరేషన్లను కూడా ప్రకటించింది. అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పింది. మొత్తం 14 హామీల్లో కేవలం ఆరింటినే పాక్షికంగా అమలు చేసి మిగతావాటి జోలి వదిలేసింది. ప్రతిపక్షాలు ఎండగడుతున్నా.. ప్రజలు నిలదీస్తున్నా కుంటిసాకులు చెప్తూ తప్పించుకుంటున్నది.*




# తెలిసే ద్రోహం.. తెలంగాణలో విధ్వంసం

## అమలు అసాధ్యమని తెలిసే హామీలు!



**ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో జర్నలిస్ట్ ప్రీతి ప్రశ్న:**
గ్యారెంటీల గురించి అడిగితే మీరు అప్పుల గురించి చెప్తున్నారు. రెడ్డి గారూ.. దీనికి సంబంధించి నేను కొన్ని గణాంకాలు చెప్తాను. అప్పులు ఉన్నాయని తెలిసినప్పటికీ.. 2024 బడ్జెట్‌లో రూ. 50 వేల కోట్లను గ్యారెంటీలకు కేటాయించారు. కొత్త అప్పులు రూ. 80 వేల కోట్లు చేయనున్నట్టు చెప్పారు. అప్పులు ఉన్నప్పుడు హామీలెలా ఇచ్చారు?

**రేవంత్ సమాధానం:**
మరేం చెయ్యాలి. అలాగే రేసు (ఎన్నికల పరుగుపందెం) నడుస్తుంది కదా ప్రీతీజీ ! రేసులోకి (ఎన్నికల బరిలోకి) దిగాక వెనుకబడకుండా ఉండాలంటే పరుగెత్తాల్సిందే. 'స్పీడ్ థ్రిల్స్.. బట్ కిల్స్' అనే స్లోగన్ తెలుసు కదా.. ఇదీ అలాగే..! అయి నా.. ఉచితాలకు వ్యతిరేకంగా ప్రచారం చేసిన మోదీ ఢిల్లీలో ఉచిత గ్యారెంటీలు ఇచ్చారు. మరెవ్వరూ ఆయన్ని ప్రశ్నించరే?! ప్రభుత్వం తరఫున కనీసం రూ.500 కోట్లను కూడా మూలధన వ్యయానికి, పెట్టుబడులకు ఖర్చు చేయలేని పరిస్థితి ఉంది ఇప్పుడు.

**సారాంశం:**
గ్యారెంటీలు అమలు చేయలేమనే పరోక్ష సందేశం

- ఆర్థిక పరిస్థితిపై అంచనా ఉన్నా అలవిగాని గ్యారెంటీలు
- హామీలపై అసలు విషయం వెల్లడించిన సీఎం రేవంత్
- తెరవెనుక నిజాలను ఢిల్లీలో బహిర్గతం చేసిన సీఎం
- అధికారం కోసమే 6 గ్యారెంటీలిచ్చినట్టు అంగీకారం
- రేసులో ఉండాలంటే తప్పదు కదా అంటూ సమర్థన
- నేటి ఆర్థిక స్థితిపై నాడే హెచ్చరించిన మీనాక్షి నటరాజన్
- ప్రజా వ్యతిరేకత తప్పదని నాడే అధిష్ఠానానికి నివేదిక
- బేఖాతర్ చేసి హామీలు గుప్పించిన రాహుల్, ప్రియాంక
- ముందు అధికారం.. హామీలు తర్వాతంటూ దాటవేత
- కర్ణాటక గుణపాఠాన్ని నెత్తికెక్కించుకోని హస్తం పార్టీ
- ఇప్పుడు అమలు చేయలేక చేతులెత్తేసిన రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 8 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ కావాలనే మోసం చేసిందా..? ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేమని కాంగ్రెస్ అధిష్ఠానానికి ముందే తెలుసా? తెలిసి కేవలం అధికారం కోసమే అడ్డగోలుగా హామీలు గుమ్మరిచ్చిందా? దీనిపై రాష్ట్రంలో పనిచేసిన అధిష్ఠానం దూతలు పార్టీ అగ్రనేతలను ముందే హెచ్చరించారా? ఆ హెచ్చరికలను పెడచెవిన పెట్టి.. అధికారం సాధించడమే ముఖ్యం.. మిగతా సంగతి తర్వాత చూద్దాం అని వాళ్ల నోర్లు మూయించారా? అధికార రేసులో ఉండేందుకు హామీలు ఇచ్చామన్న సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు › 10వ పేజీలో

### వందరోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలు అమలుకాని తీరిది!

| | | |
|---|---|---|
| 1. మహిళలకు ప్రతినెల రూ. 2500 | ✗ | అమలు కాలేదు |
| 2. రూ.500లకే గ్యాస్ సిలిండర్ | ✓✗ | పాక్షికంగా అమలు |
| 3. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం | ✓ | అమలైంది |
| 4. రైతులకు రూ. 15వేలు | ✓✗ | ఈ సీజన్‌లోనే ప్రారంభం |
| 5. రైతు కూలీలకు రూ. 15వేలు | ✗ | అమలు కాలేదు |
| 6. వరి పంటకు రూ. 500 బోనస్ | ✓✗ | కేవలం సన్న ధాన్యానికే |
| 7. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ | ✓✗ | పాక్షికంగా అమలు |
| 8. ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు | ✗ | అమలు కాలేదు |
| 9. ఇండ్లులేని వారికి ఇంటి స్థలం | ✗ | అమలు కాలేదు |
| 10. ఉద్యమకారులకు 250గజాల స్థలం | ✗ | అమలు కాలేదు |
| 11. విద్యార్థులకు 5 లక్షల విద్యాభరోసా | ✗ | అమలు కాలేదు |
| 12. మండలానికో ఇంటర్నేషనల్ స్కూల్ | ✗ | అమలు కాలేదు |
| 13. రూ. 4వేల పింఛన్ | ✗ | అమలు కాలేదు |
| 14. 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ | ✓ | అమలైంది |



# కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులు!

## గుజరాత్‌లో రాహుల్‌గాంధీ సంచలన వ్యాఖ్యలు

- పార్టీలో ఉంటూ బీజేపీకి పని చేస్తున్నారంటూ ఆగ్రహం
- అలాంటి వారు బయటకు వెళ్లి పనిచేయాలంటూ అసహనం
- ఇటీవలే మోదీతో తనకు మంచి సంబంధాలున్నాయన్న రేవంత్
- అగ్రనేత రాహుల్‌గాంధీ హెచ్చరికలతో రాష్ట్ర కాంగ్రెస్‌లో కలకలం
- రాహుల్ వ్యాఖ్యలు రేవంత్‌కు కూడా వర్తిస్తాయేమోనంటూ చర్చ

*'ప్రధానమంత్రి మోదీతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి. పాలసీల పరంగా మాత్రమే నేను ఆయనను వ్యతిరేకిస్తాను' అని శుక్రవారం ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఓ ప్రశ్నకు జవాబుగా సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు.*

*'కాంగ్రెస్ పార్టీలో కొందరు బీజేపీ కోవర్టులున్నారు. వాళ్లంతా కాంగ్రెస్‌లో ఉంటూ బీజేపీ కోసం పనిచేస్తున్నారు. అలాంటి వాళ్లు బయటకు వెళ్లి పనిచేయాలి. వాళ్లు 10, 20, 30 ఇలా ఎంతమంది ఉన్నా సరే వాళ్లందర్నీ పార్టీ నుంచి పంపిచేస్తా'*

ఇవీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ గుజరాత్‌లోని ఓ కార్యక్రమంలో శనివారం సొంత పార్టీ నేతలను ఉద్దేశించిన చేసిన వ్యాఖ్యలు.

హైదరాబాద్, మార్చి 8 (నమస్తే తెలంగాణ): ఒకే రోజు తేడాతో సీఎం రేవంత్‌రెడ్డి.. మోదీతో తనకు మంచి సంబంధాలున్నాయని చెప్పడం, మరోవైపు కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులున్నారని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించడం సంచలనంగా మారింది. ఈ వ్యవహారం రాష్ట్ర కాంగ్రెస్‌లో కలకలం రేపుతున్నది. రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు కేవలం గుజరాత్‌కే పరిమితమవుతాయా లేక తెలంగాణకు కూడా వర్తిస్తాయా అంటూ పార్టీ నేతలు ఆరా తీస్తున్నారు. ముఖ్యంగా రాహుల్ వ్యాఖ్యల ఉద్దేశం వెనుక రేవంత్‌రెడ్డి కూడా ఉన్నారేమో అన్న అనుమానాలు › 10వ పేజీలో

## ముఖ్యమంత్రి 39వ ఢిల్లీ పర్యటన రద్దు

ఎవరూ రావద్దు.. ఫోన్ చేసిచెప్పిన ఏఐసీసీ పెద్దలు › 10

## 17న గౌడన్నల 'చలో హైదరాబాద్'

- నీరా కేఫ్‌ను గౌడ కులస్థులకే ఇవ్వాలి
- ధ్వంసంచేసిన శంకర్‌రెడ్డిపై చర్యలేవి?
- మంత్రిని తప్పుదోవ పట్టిస్తున్న ఆఫీసర్లు
- లక్షలాది మందితో అసెంబ్లీని ముట్టడిస్తం
- ప్రభుత్వానికి గౌడ సంఘాల హెచ్చరిక
- కేసు నమోదుకు వెనుకాడిన ఎస్‌హెచ్‌వో

› 5



## ఎస్సీ వర్గీకరణ చేయకుండానే ఫలితాలా?

గ్రూప్ - 1,2,3 ఫలితాల విడుదలపై విమర్శలు › 9

కాంగ్రెస్ సర్కారు తీరుపై దళిత సంఘాల మండిపాటు

## కర్ణాటకలో ఇద్దరిపై గ్యాంగ్‌రేప్

- వెంట వచ్చిన ముగ్గురు పర్యాటకుల్ని కెనాల్‌లోకి తోసివేత
- ఒకరి దుర్మరణం.. కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో ఘోరం

› 11



## వాతావరణం.. గందరగోళం!

- లానినా కొనసాగుతున్నా.. భిన్నమైన పరిస్థితులు
- ఫిబ్రవరిలోనే రికార్డు స్థాయిలో భానుడి భగభగలు
- 124 ఏండ్లలోనే అత్యధికమంటూ ఐఎండీ రిపోర్ట్
- వానకాలంలో కురిసే వర్షపాతంపైనా అనుమానాలు
- నిరుటి కంటే ఈసారి వానలు తక్కువేనన్న నిపుణులు
- గ్లోబల్ వార్మింగ్ వల్లే లానినాలో మార్పులని వెల్లడి

› 11

## టారిఫ్‌ల తగ్గింపునకు భారత్ అంగీకారం

ట్రంప్ ప్రకటన › 11

